# దమ్మపేట మండలంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ విస్తృత పర్యటన

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలన.. ప్రజా సమస్యలపై ఆరా



**దమ్మపేట, సెప్టెంబర్. 18, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలంలోని పూసుకుంట, కట్కూరు గ్రామాల్లో డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ మద్దినేని మురళి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రమాణాలు, ప్రతిభాపాటవాలను స్వయంగా పరిశీలించారు. పిల్లలకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గ్రామస్తులతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 19 | సెప్టెంబర్ | 2026 ◆ పేజీలు : 5


# జిల్లా కలెక్టర్ తో డిజిటల్ భారత్ నిధి నిధులతో చేపడుతున్న టెలికాం ప్రాజెక్టులపై సమీక్ష



- టెలికాం శాఖ_ బిఎస్ఎన్ఎల్ అధికారులతో భేటీ

**కొత్తగూడెం కలెక్టరేట్ ,సెప్టెంబర్ 18 ,(ప్రజాజ్యోతి)** భారత ప్రభుత్వ డిజిటల్ భారత్ నిధి నిధులతో చేపడుతున్న టెలికాం ప్రాజెక్టుల పురోగతి, ప్రస్తుత టెలికాం మౌలిక సదుపాయాల స్థితిపై టెలికమ్యూనికేషన్స్ శాఖ, హైదరాబాద్ కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కర రావు , ఎన్. సత్యనారాయణ లు శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వివరించారు. 16 చోట్ల 4G సాచురేషన్ ప్రాజెక్టు సైట్లకు భూసేకరణ పెండింగ్ లో ఉందని, ఈ ప్రాజెక్టును కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నందున భూముల గుర్తింపు , కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని డి ఓ టి అధికారులు కోరారు.అలాగే అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రతి నెలా జిల్లా స్థాయి టెలికాం కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీ.ఓ. ప్రకారం ఏదైనా తవ్వకం పనులు చేపట్టే ముందు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా కాల్ బి ఫర్ యు డిగ్ యాప్ ను ఉపయోగించేలా ఆదేశాలు ఇవ్వాలని టెలికాం అధికారులు కలెక్టర్ ను కోరారు. ఇంకా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఆర్ ఓ డబ్ల్యు.ఓ. కు అనుగుణంగా పట్టణ స్థానిక సంస్థ అంతర్గత అనుపాలన ఉత్తర్వులు జారీ చేసేలా ఆదేశించాలని కూడా డి ఓ టి అధికారులు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అన్ని అంశాలలో పూర్తి సహకారం అందిస్తామని, తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏటీఎం సుభాష్, జే టి ఓ సందీప్,బాలకృష్ణ, సైదులు, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




# బ్యాంకులో బంగారం గోల్‌మాల్

- కస్టమర్ల నమ్మకమే ఆసరాగా బంగారం తరలింపు?
- ఇతర ఫైనాన్స్ సంస్థల్లో కుటుంబ సభ్యుల పేర్లతో తాకట్టు పెట్టినట్టు సమాచారం

**అశ్వారావుపేట: ప్రజా జ్యోతి సెప్టెంబర్ 18** కస్టమర్లు బ్యాంకుపై ఉంచిన నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని వారి బంగారాన్ని నిబంధనలకు విరుద్ధంగా ఇతర ఆర్థిక సంస్థల్లో తాకట్టు పెట్టినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఎస్‌బీ బ్యాంకులో పనిచేసే ఉద్యోగి లింగిశెట్టి సుబ్రహ్మణ్యం (అలియాస్ సుబ్బు )పాత్రపై ప్రస్తుతం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకు కస్టమర్లకు సంబంధించిన బంగారాన్ని సీఎస్‌బీ బ్యాంకు కేవైసీ వివరాల ఆధారంగా తీసుకెళ్లి, అనంతరం శ్రీరామ్ గోల్డ్ ఫైనాన్స్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గోల్డ్ ఫైనాన్స్‌పాటు మరికొన్ని తాకట్టు వ్యాపార సంస్థల్లో పెట్టినట్టు సమాచారం. ఈ వ్యవహారంలో ఒక సంస్థలో ఉపయోగించిన కేవైసీ వివరాలు మరో సంస్థలో ఉన్న వివరాలతో సరిపోలకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది.

**కుటుంబ సభ్యుల పేర్లతోనూ తాకట్టు?**

సుబ్బు తన పేరుతో మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల పేర్లను ఉపయోగించి కూడా బంగారాన్ని తాకట్టు పెట్టినట్టు సమాచారం. ఒక చోట ఒక పేరు, మరో చోట మరో పేరు కనిపిస్తుండటంతో అసలు బంగారం ఎవరి పేరుతో, ఏ సంస్థలో, ఎప్పుడు తాకట్టు పెట్టారనే

మిగతా 2 లో...

# ఆకస్మిక తనిఖీలతో అధికారులకు హడలెత్తిస్తున్న కలెక్టర్

- కొత్తగూడెం పాల్వంచలో వరుసగా ఆకస్మిక తనిఖీలు
- ప్రభుత్వ హాస్పిటల్స్ హాస్టల్స్ ,సర్ ప్రక్రియ పాఠశాలలపై దృష్టి సారిస్తున్న జిల్లా కలెక్టర్
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 18 ,(ప్రజా జ్యోతి)** గత కొన్ని రోజుల నుండి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్వంచ_ కొత్తగూడెం ప్రాంతాలలో అనేక ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు, ప్రధానంగా ప్రభుత్వ హాస్పిటల్స్ ను ప్రక్రియపై ప్రభుత్వ హాస్టల్స్ ను పాఠశాలలను ఆకస్మికంగా కలెక్టర్ అంకిత్ తనిఖీలు



చేస్తూ అధికారులను హడలెత్తిస్తున్నారు, ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కొత్తగూడెం

మిగతా 2 లో...

# ఏసీబీకి చిక్కిన హాస్టల్ వార్డెన్




**చర్ల, సెప్టెంబర్ 18:(ప్రజాజ్యోతి):** చర్ల మండలం సత్యనారాయణ పురం గ్రామంలోని గిరిజన బాలుర వసతి గృహ వార్డెన్ భూక్యా వాల్ సింహా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.వసతి గృహంలో పనిచేస్తున్న ఓ వంట మనిషి జీతాల బిల్లులు చేసేందుకు వార్డెన్ తొలుత రూ.20 వేలు డిమాండ్ చేయగా చివరకు రూ.14 వేలకు ఒప్పందం ప్రకారం శుక్రవారం రూ.14 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు డీఎస్పీ రమేష్ తెలిపారు.భూక్యా వాల్ సింహా పాల్వంచ ఎస్టీ బాలుర వసతి గృహంలో వార్డెన్‌గా పనిచేస్తూ, పలు చోట్ల ఇన్‌చార్జి వార్డెన్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నారు .ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీకి సమాచారం అందించాలని డీఎస్పీ రమేష్ కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- గిరిజన, ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం



**దమ్మపేట, సెప్టెంబర్. 18, (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గిరిజన, ఆదివాసీ వర్గాలకు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ దమ్మపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు, అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం లభించిందని పేర్కొన్నారు. గిరిజనులకు అందిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. గిరిజన, ఆదివాసీ వర్గాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నాయకులు మాట్లాడారు. భవిష్యత్తులో కూడా తమ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు రావుల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రూప్‌సింగ్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, ఉపసర్పంచ్ ముత్తిన రామకృష్ణ, గిరిజన యువజన నాయకులు జారే రామకృష్ణ, పాయం ప్రవీణ్, మండల సీనియర్ నాయకులు దారా యుగంధర్, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసుబాబు, నియోజకవర్గ యువజన మాజీ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల మాజీ యువజన అధ్యక్షుడు మండవ సత్యనారాయణ, అబ్దుల్ జిన్నా, వెలుగోటి మహేష్, రావూరి వీరయ్య, దారా రాము, రూప రాంబాబు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, తాళ్ల వెంకటేశ్వరరావు, మద్దెల పుల్లారావు, కొలికపోగు కాంతారావు, బండి ప్రసాద్, దండబత్తుల కాంతారావు, కౌలూరి నాగార్జున, కుంట ఏడుకొండలు, మీడియం సురేష్, ఇటిక సంతోష్, మడిపల్లి పోలరావు, మచ్చల వెంకటేష్, గుర్రం వెంకటరామయ్య, బేతి వీరస్వామి, మారుతీ మహాలక్ష్మయ్య, చిక్కాల రవీంద్ర, తోట శ్రీను, రావుల లక్ష్మణ్, నరేంద్ర, పాయం సంతోష్, మెచ్చు వెంకట్, ఎల్కం నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు జీఎమ్ఆర్పీ పాలిటెక్నిక్ లో విద్యార్థుల నిరసన...

- జీవో 97 శక్తి స్కీమ్ రద్దు చేయాలని డిమాండ్...
- తరగతులు బహిష్కరణ, పరీక్షల బహిష్కరణకు పిలుపు...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి /మణుగూరు, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి : –** మణుగూరు పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ జీఎమ్ఆర్పీ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 97 (శక్తి స్కీమ్ ) కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. శుక్రవారం కళాశాల ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ జీవో వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని, విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ జీవో 97 రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని విద్యార్థులు స్పష్టం చేశారు. అందులో భాగంగా తరగతులకు వెళ్లబోమని, బయోమెట్రిక్ హాజరును పూర్తిగా బహిష్కరిస్తున్నామని ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే పరీక్షలను కూడా బహిష్కరించి, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆకస్మిక తనిఖీలతో అధికారులకు హడలెత్తిస్తున్న జిల్లా కలెక్టర్





(మొదటి పేజీ తరువాయి... )

పాల్వంచ ప్రాంతాలలో ముమ్మర తనిఖీలు చేపట్టారు, కొత్తగూడెం తాహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించి హియరింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఓటు కోల్పోయిన వారికి బి.ఎల్.ఓలు నేరుగా అందజేసిన నోటీసులకు సరైన ధ్రువపత్రాలను తాహసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చిన అర్హులైన ఓటర్లతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ఓటర్ల దృవపత్రాలు సక్రమంగా ఉండేలా ఏ.ఈ.ఆర్.ఓ,బి.ఎల్.ఓ లు చూసుకోవాలని తెలిపారు. అనంతరం డేటా ఎంట్రీ చేస్తున్న విభాగం వద్ద దృపత్రాలను, వాటి వివరాలను ఆన్లైన్ చేస్తున్న సిబ్బందితో మాట్లాడి తెలుసుకు

న్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిన ధ్రువపత్రాలను పరిశీలించారు. కొత్తగూడెం ప్రాంతంలో నాలుగు ఏ.ఈ.ఆర్.ఓ లు ఈ హియరింగ్ ప్రక్రియలో పనిచేస్తున్నారని, ఆగస్టు 27వ తేదీ నుంచి నోటీసులు స్వీకరిస్తున్నామని, మొత్తం 9036 హియరింగ్ నోటీసులకు గాను ఇప్పటి వరకు ఇప్పటివరకు సుమారు ఆరు వేలు నోటీసులు తీసుకున్న దరఖాస్తులుదారుల నుంచి సరైన ధ్రువపత్రాలను తీసుకున్నట్లు తహసీల్దార్ పుల్లయ్య జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈనెల 22వ తేదీ ఈ హియరింగ్ ప్రక్రియకు చివరి గడువు కావున వేగవంతం పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తాహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన కొత్తగూడెం మండలంలోని పీఎంశ్రీ పథకంలో కొనసాగుతున్న కూలీలైన్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ సందర్శించారు. పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తుండగా ఆరవ తరగతిలో ఇంగ్లీష్ సబ్జెక్టు పై పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం ఏ విధంగా ఉంది అని విద్యార్థులతో చదివించి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఇంగ్లీష్ తోపాటు అన్నీ సబ్జెక్టులల్లో రాణించేలా కృషి చేయాలని ఉపాధ్యాయుడు హరిబాబుకు సూచించారు. పాఠశాలకు త్రాగునీరు వసతులు ఏమున్నాయని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ తో పాటు బయట నుంచి మినరల్ వాటర్ విద్యార్థుల త్రాగునీరు కోసం అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా పాల్వంచ ఏరియా ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ప్రజారోగ్య కార్యక్రమాలు సకాలంలో రోగులకు అందించాలని, అందిస్తున్న వైద్య సేవలను ఆసుపత్రి సూపరిడెంటెంట్ డాక్టర్ ముక్కటేశ్వర రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న మెయిల్ వార్డు, ఫిమేల్ వార్డు ఎమర్జెన్సీ వార్డు, క్యాజువాలిటీ, డయాలసిస్ సెంటర్, బ్లడ్ స్టోరేజ్ యూనిట్, ఆపరేషన్ థియేటర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఐపీ విభాగంలో రికార్డులను పరిశీలించి ఈ రోజు ఎన్ని జ్వరాల కేసులు నమోదయాయని అడిగి తెలుసుకున్నారు. 17 జ్వరాలు నమోదైన రోగులకు అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నటట్లు జిల్లా కలెక్టర్ కు సిబ్బంది తెలియజేశారు. ఆస్పత్రిలో వార్డుల్లో పరిశీలిస్తున్న నేపథ్యంలో ఒక బెడ్ పై ఇద్దరు రోగులు ఉండడానికి గమనించిన జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆరాతీశారు. ఆసుపత్రిలో 80 బెడ్లను ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని, మరో 50 బెడ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను సూపర్డెంటెంట్ కోరారు. అదేవిధంగా ఆస్పత్రిపై మరో అంతస్తు నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేస్తే పరిశీలిస్తానని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం పొందేలా భరోసా కల్పించేలా సేవలు విస్తృతం చేయాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో జూలూరుపాడు మండలానికి చెందిన కొంతమంది రోగి కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ తో స్వయంగా మాట్లాడారు. జూలూరుపాడు మండలంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పరిశీలిస్తానని పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని సూపరిడెంటెంట్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆసుపత్రి ఆర్ఎంఓ సోమరాజు దొర, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో బంగారం గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి... )

అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇది నిజమైతే బ్యాంకు అంతర్గత నియంత్రణలు, బంగారం భద్రత, కస్టమర్ కేవైసీ వివరాల వినియోగం వంటి అంశాలపై తీవ్ర ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా కస్టమర్ల బంగారం బ్యాంకు నుంచి బయటకు వెళ్లిన సందర్భంలో సంబంధిత రికార్డులు, తాకట్టు పత్రాలు, కేవైసీ వివరాలు, సీసీ కెమెరా దృశ్యాలు, ఉద్యోగి లావాదేవీలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**నిజాలు వెలుగులోకి రావాల్సిందే**

ఈ వ్యవహారంపై ఆరోపణలు మాత్రమే కాకుండా సంబంధిత సంస్థల రికార్డుల పరిశీలనతో వాస్తవాలు బయటపడాల్సి ఉంది. సీఎస్‌బీ బ్యాంకు యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టి, కస్టమర్ల బంగారానికి సంబంధించిన రికార్డులను సరిపోల్చితే అసలు విషయం స్పష్టమయ్యే అవకాశం ఉంది. అదే విధంగా బంగారం తాకట్టు పెట్టినట్టు చెబుతున్న ఫైనాన్స్ సంస్థల వద్ద ఉన్న పత్రాలు, కేవైసీ వివరాలు, తాకట్టు తేదీలు, బంగారం వివరాలను పరిశీలించడం ద్వారా ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉందన్నది తేలాల్సి ఉంది. కస్టమర్ల ఆస్తి విషయంలో అనుమానాలకు తావులేకుండా పారదర్శక విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత సంబంధిత బ్యాంకు అధికారులపై ఉంది. ఈ వ్యవహారంపై సుబ్రహ్మణ్యం అనే ఒక్క వ్యక్తి ఇంత వ్యవహారం నడిపించాడు అంటే నమ్మశక్యంగా లేదని మరియు దీని వెనక బలమైన వ్యక్తులు లేదా బ్యాంకు సిబ్బంది ఉన్నారని కుటుంబ సభ్యులు మరియు కస్టమర్లు కూడా ఆరోపిస్తున్నారు. ఎవరున్నారు అనేదానిపై స్పష్టత అవసరం ఉంది దీనిపై సంబంధిత పోలీస్ శాఖ వారు విచారణ జరిపితే



తప్పు మిగతా విషయాలు వెల్లోకి రావనేది పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఎంపీడబ్ల్యూల సేవలకు సత్కారం

**చర్ల, సెప్టెంబర్ 18:(ప్రజాజ్యోతి ):** చర్ల మండలం కేశవపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం ఎంపీడబ్ల్యూలుగా సేవలందిస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందిని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. వారి సేవలను గుర్తిస్తూ ప్రతి ఒక్కరికీ గౌరవ సూచకంగా సైకిళ్లను బహుకరించి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అభివృద్ధిలో సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశవపురం సర్పంచ్ శ్రీమతి కాపుల శారద, ఉపసర్పంచ్ కునారపు సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఐడిఓసీలో ఘనంగా ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

- వెదురు పెంపకాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్





కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబరు 18 (ప్రజాజ్యోతి ) ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను స్థానిక ఐ డి ఓ సి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ,ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్యఅతిథిగా పాల్గొని వెదురు పెంపకం, పర్యావరణ పరిరక్షణ, వెదురు ఆధారిత ఉత్పత్తుల ప్రాధాన్యతపై మాట్లాడారు. వెదురు వేగంగా పెరిగే సహజ వనరు మాత్రమే కాకుండా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించే మొక్క అని తెలిపారు. వెదురు పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు నేలకోతను నియంత్రించవచ్చని అన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు వెదురు వంటి ఉపయోగకరమైన మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వెదురును ఇళ్ల నిర్మాణం, ఫర్నిచర్, కాగితం, హస్తకళలు, అలంకరణ వస్తువులు తదితర అనేక రకాల ఉత్పత్తుల తయారీలో వినియోగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. వెదురు ఆధారిత ఉత్పత్తులకు మార్కెట్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కళాకారులు, చేతివృత్తిదారులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ నైపుణ్యాలకు ఆధునిక సాంకేతికత, డిజైన్‌లను జోడించడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.వెనుకబడిన తరగతులకు చెందిన కళాకారులు, చేతివృత్తిదారులను వెదురు ఆధారిత ఉత్పత్తుల తయారీ వైపు ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా వెదురు ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిని విజయలక్ష్మి ,మేదర కుల సంఘ నాయకులు కొంటు శ్రీనివాస్, స్వరూప,సిందూజ,కళావతి, రమాదేవి, పిల్లి శీను, సోమయ్య, బొల్లం శ్రీనివాస్, ప్రవల్లిక, కళాకారులు, చేతివృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో ఆధ్యాత్మిక శోభ

- గణేష్ నవరాత్రుల్లో అన్నదానం
- మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి





మణుగూరు, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి : – గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మణుగూరు నూతన పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిపించారు.ఈ కార్యక్రమాన్ని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ప్రారంభించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఇలా భక్తిశ్రద్ధలతో అన్నదానం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగబాబు, ఎస్ఐలు నగేష్ కుమార్, రవూఫ్ లు పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించి సేవా భావాన్ని చాటారు. భక్తులతో కిటకిటలాడిన పోలీస్ స్టేషన్ ఆవరణ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- మణుగూరులో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం
- ఎస్టీ రిజర్వేషన్ 6% నుండి 10% కి పెంచిన ఘనత కేసీఆర్ దే
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు
- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు





మణుగూరు, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి : –బీఆర్ఎస్ పార్టీ మరోసారి తన ఉనికిని చాటుకుంది. పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా కదిలారు. ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన అంశాన్ని గుర్తు చేస్తూ శుక్రవారం కేసీఆర్ కు కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించారు. కోయ, లంబాడీ వర్గాలకు 6 శాతం నుండి 10 శాతానికి రిజర్వేషన్ పెంచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని రేగా కాంతారావు అన్నారు. కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు నిజమైన గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో పేదలు, రైతులు, కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. అదే సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. హామీలు అమలు చేసే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని రేగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూజీసీ-నెట్‌లో సత్తా చాటిన పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల అధ్యాపకులు



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి)యు సి జి నెట్ లో పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ (స్వయంప్రతిపత్తి) పాల్వంచకు చెందిన అధ్యాపకులు హెచ్ శ్రీనివాసరావు వాణిజ్య శాస్త్రం విభాగంలో, భూక్య నరసింహారావు కంప్యూటర్ సైన్స్ విభాగంలో యూజీసీ–నెట్ పరీక్షలో అర్హత సాధించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ మాట్లాడుతూ, అధ్యాపకులు యూజీసీ–నెట్‌లో అర్హత సాధించడం కళాశాలకు గర్వకారణమని, వారి విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు. అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధన రంగంలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు శ్రీనివాసరావు శ నరసింహారావు లను అభినందించి, వారి భవిష్యత్ విద్యా, పరిశోధనా ప్రస్థానానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా అమ్మ హోటల్ సెంటర్లో అన్నదానం



గుండాల సెప్టెంబర్ 18ప్రజా జ్యోతి మండల కేంద్రంలోని అమ్మ వాటర్ సెంటర్లో వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రుల ఉత్సవాలు భాగంగా శుక్రవారం వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని తాసిల్దార్ పత్తిని సంగీత, ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రారంభించారు వచ్చిన భక్తులకు నిరువకులు ఏర్పాట్లను విరివిరిగా ఏర్పాటు చేయడంతో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గద్దం హేమంత్ కుమార్, గుండెబోయిన రాత్విక్ , గామాల పార్టీ రాహుల్, గద్దం సుమంత్, ఎస్ చైతన్య, ఎస్ హరిత, ఎం శ్రీరామ్, ఎం వంశీ, ఆర్ వివేక్ సింగ్, పి సందీప్, ఎండి అజ్మీత్, వి మనీ సాత్విక్, ఎస్.కె యాసిన్, ఎస్ లాలయ్య, జి రామకృష్ణ, జి నవీన్, ఎస్ వినోద్, జి సురేష్,గ్రామస్తులు, నిర్వాకులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

- పూజల్లో పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల దంపతులు

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి) విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి లో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ మహాయజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పెద్దోజు నాగాచార్యులు, అరిగే శశాంకాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజ కార్యక్రమంలో భాగంగా స్వామివారి మూల మంత్రోచ్చారణ తో హోమం, మహాగణపతి పూజ, మండపారాధన, మహానైవేద్యం వంటి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి పాత పాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సృష్టి నిర్మాణానికి ఆద్యుడు శిల్ప కళలకు మూలపురుషుడు దైవశిల్పి, సకల కళలకు మూల పురుషుడు విశ్వకర్మ అని కొత్వాల అన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాపర్తి వెంకటాచారి, నాంపల్లి వేణుగోపాలాచారి, జుజ్జూరి ప్రభాకరాచారి, గోల్డ్ రవి ,మోగిలోజు సీతారామాచారి, కాసర్ల రామారావు, నాయకులు చింతా నాగరాజు, దారా చిరంజీవి, కొమర్రాజు విజయ్, సాంబయ్య, ధనలక్ష్మి గోల్డ్ రాము, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఈశ్వర్ గణేష్ మహల్ లో 5వ రోజు ఘనంగా లక్ష్మీ గణపతి కుంకుమ పూజ



**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 18 ,(ప్రజా జ్యోతి)** పాల్వంచ పట్టణంలో గత 60 సంవత్సరాల నుండి పాల్వంచ వర్తక సంఘం ఆధ్వర్యంలోని శ్రీ ఈశ్వర్ గణేష్ మహల్ నందు వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి,ఇందులో భాగంగా శుక్రవారం5వ రోజు మహిళా భక్తులచే లక్ష్మీ గణపతి కుంకుమ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు నాని శర్మ స్వామివారికి ఇష్టమైన కుంకుమ పూజను వైభవ వేదంగా నిర్వహించారు , ఈ సందర్భంగా స్వామివారి పాదాల వద్ద చీరను ఉంచి లక్కీ డ్రా తీయడం జరిగింది. ఈ చీరను స్పాన్సర్ చేసిన శ్వేతా ఈవెంట్స్ అధినేతలు నగేష్-శ్వేత దంపతులకు, ఉత్సవ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాలను ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి పర్యవేక్షణలో ప్రతిరోజూ నియమ నిష్టలతో నిర్వహిస్తున్నారు.ఈ పూజా కార్యక్రమంలో చలవాది రాజ్యలక్ష్మి, గుబ్బ దుర్గ, మౌనిక, సుష్మ, సౌజన్య, నాగ, కళ్యాణి, జ్యోతి, కొప్పరపు సౌజన్య, దీప్తి, ఇందిరా, భారతి, విశ్వాంబరి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అన్నదానం

- **అన్నదానాన్ని ప్రారంభించిన వార్డు కౌన్సిలర్ దండు సారయ్య**





**ఇల్లందు, సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ప్రారంభించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని గణపతి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి వచ్చిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి మణి కిరణ్ లకు శాలువాలు, బిఆర్ఎస్ నాయకుడు అబ్దుల్ నభి ని కండువాతో సన్మానించారు. ముందుగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు

**చర్ల, సెప్టెంబర్ 18 :(ప్రజా జ్యోతి):** చర్ల మండలంలోని సత్యనారాయణపురం మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల ఎంఈఓ పీ .వి .రమణ , ఎంపీడీఓ ఈదయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజేశ్వరి తదితరులతో పాటు 81 బెటాలియన్ సీఆర్ పీఎఫ్ కమాండెంట్ శ్రీ ముఖేష్ కుమార్ సింగ్ పాల్గొన్నా రు.విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని, క్రీడలతో పాటు చదువులోనూ రాణించి మంచి భవిష్యత్తును సాధించాలని వారు ఆకాంక్షించారు.శ్రీ గణపతి నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని 81 బెటాలియన్ సీ ఆర్ పీఎఫ్ ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 81 బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్, 2ఐ/సీ సంతోష్ సింగ్, ఇమ్రాన్ కుమార్, రాజేశ్వరి, రాజేష్ కుమార్, దామోదర్ సింగ్, అమల్ కుమార్, రాజేష్, దేవేంద్ర, గ్రెబియేల్ తదితరులు పాల్గొన్నారు.





# కుదునూరులో బీఆర్ఎస్ నిరసన

- **ఇసుక లారీల సమస్యపై ధర్నా**





**చర్ల, సెప్టెంబర్ 18:(ప్రజా జ్యోతి):** చర్ల మండలం కుదునూరులో శుక్రవారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇసుక లారీల సమస్యపై భారీ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ రావులపల్లి రాంప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ అధికార పార్టీలో చేరితే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, నిధులు తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంత రూపురేఖలు మారుస్తానని గతంలో ఎమ్మెల్యే చెప్పిన మాటలు అమలు కాలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కంటే వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. భద్రాచలం—వాజేడు ప్రధాన రహదారి గుంతలమయంగా మారిందని, అత్యవసర వైద్యం కోసం రోగులు, గర్భిణులను తరలించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాంప్రసాద్ అన్నారు . రహదారి సమస్యపై ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కాకుండా కమీషన్ల వ్యవహారాలకు కేంద్రంగా మారిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు, పీఏలు అధికారులు, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి తీర ప్రాంతాల్లో ఇసుక రవాణా పేరుతో నిబంధనలకు విరుద్ధంగా భారీ లారీలు తిరుగుతున్నాయని దీంతో అంతర్గత రహదారులు దెబ్బతినడంతో పాటు ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు . ఇసుక రవాణాపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తాలిపేరు ప్రాజెక్టు గేట్లు, కాలువల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, సోయం రాజారావు, సయ్యద్ అజీజ్, పాకాల సత్యనారాయణ రాజు, మాతని రాము, గొర్ల రాజబాబు, పంజా రాజు, కాకి అనిల్, కొంభతిని రాము, ఆంబోజి సతీష్, కుప్పాల సౌజన్య, కుప్పాల నిరంజన్, పలక రమేష్, కుదునూరు సర్పంచ్ కుంజ కమల, ఎడ్ల రామదాసు, పాసిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, మెంతుల నాగరాజు, గోరెంట్ల వెంకటేశ్వర రావు, కనుకు వీరభద్రం, తడికల చంద్రశేఖర్, సంతపురి సతీష్, మామిడి రాజు, తడికల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి బీఆర్ఎస్ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు



**ఆళ్ళపల్లి, సెప్టెంబర్18(ప్రజా జ్యోతి)** గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు బీఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. ఆయన పిలుపు మేరకు ఆళ్ళపల్లి మండల కేంద్రంలో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన నిర్ణయాన్ని గుర్తుచేసుకుంటూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.నాయకులు మాట్లాడుతూ తండాలు, గూడేలకు గ్రామ పంచాయతీలుగా గుర్తింపు, గిరిజన గురుకులాలు, వసతి గృహాలు, ఉపకార వేతనాలు, పోడు భూములకు అర్హులైన వారికి హక్కు పత్రాలు, గిరి వికాసం వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. గిరిజన యువతకు స్వయం ఉపాధి, ఆర్థికాభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, మాజీ జడ్పీటీసీ కొమరం హనుమంత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. బాబా ఆధ్వర్యం నిర్వహించారు. పాతూరు సర్పంచ్ ఈసం రుక్మిణి, ఆళ్ళపల్లి ఉపసర్పంచ్ అరీఫ్, రాయపాడు ఉపసర్పంచ్ పూసం నాగేష్, మండల నాయకులు పూసం ప్రసాద్, రఘుపతి, తాటి నరసింహారావు, వార్డు సభ్యుడు కొమరం వెంకట కృష్ణరాజు, తాళ్లపల్లి ఎల్లాగౌడ్, పూనం రమణ, జార భాస్కర్, ఊకె లలిత, కుంజా వెంకట్, ఆదాం, చింటు, కల్తీ నాగేష్, గొగ్గేల ప్రశాంత్, గొగ్గేల గోపాల్, గొగ్గేల శ్రీను. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- **ఏఐకేఎంఎస్**




**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 18,(ప్రజాజ్యోతి)** కొత్తగూడెం జిల్లాలో కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాల మీదట ధర్నా నిర్వహించారు, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దారు దార ప్రసాదుకు అందజేశారు, ఈ సందర్భంగాఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్తీ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి రాములమ్మ, మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 376 మండలాలలో వర్షపాతం పూర్తిగా లేదని ,20% వరి మాత్రమే సాగైందని అన్నారు ,గతం కంటే ఈసారి వర్ష నమోదు శాతం తగ్గడం, పంటల సాగు తగ్గడం వీటివలన రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు , అదేవిధంగా రైతులు వడ్డీలు అప్పులు కట్టలేక వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది అన్నారు,ఈ తరుణంలో ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, అలాగే బోరు బావల కింద కరెంటుతో సాగు చేసుకుంటున్న రైతులకు 16 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించాలని, అవగాహన లేని రైతులకు యాప్ ల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులకు యాప్ సిస్టం ని కూడా రద్దు చేయాలని పరువు డిమాండ్ చేశారు, ఏజెన్సీ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం 200 పని దినాలు నడిపించాలని, రోజు వారి కూలిగా 600 ఇవ్వాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హిడమ, పి వై ఎల్ పట్టణ అధ్యక్షులు లిక్కి నరేష్, బత్తుల నాగరాజు,పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు కల్తీ రాములమ్మ, జిల్లా నాయకురాలు బి వెంకటమ్మ, సంధ్య,రాధా,నందిని,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో ఘనంగా ప్రారంభమైన ఏఐఎస్టిఏ 2026 పోటీలు

- పాల్వంచ-కొత్తగూడెం వేదికగా 300 మందికి పైగా హాజరైన క్రీడాకారులు







**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 17,(ప్రజాజ్యోతి)** శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సహకారంతో పాల్వంచ–కొత్తగూడెం జంట నగరాల వేదికగా జరుగుతున్న ఆలిండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్ 2026 ప్రధాన పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ , శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎన్. సురేష్‌రెడ్డి లు పోటీలను ప్రారంభించారు. జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ పోటీలకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 300 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత తెలంగాణలో ఇంతటి స్థాయి సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌కు పాల్వంచ–కొత్తగూడెం వేదిక కావడం గర్వకారణమన్నారు. జాతీయ స్థాయి క్రీడాకారుల ఆటలను చూసి స్థానిక క్రీడాకారుల్లో స్ఫూర్తి పెరగాలని, పాల్వంచ నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. 85 ఏళ్లు దాటిన క్రీడాకారులు సైతం ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ మాట్లాడుతూ జిల్లాలో టెన్నిస్‌కు మరింత ప్రాధాన్యత కల్పించి, క్రీడాకారులకు అవసరమైన శిక్షణ అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఎన్. సురేష్ రెడ్డి మాట్లాడుతూ పాల్వంచను క్రీడారంగంలో ప్రపంచ పటంలో నిలిపేలా సహకరిస్తానన్నారు. టోర్నమెంట్ నిర్వహణలో కృషి చేస్తున్న జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగంధర్ రెడ్డి, కార్యదర్శి జకరయ్య, వైస్ ప్రెసిడెంట్ వై. వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ టి ఏ లీగల్ అడ్వైజర్ మాజీ జడ్జి రామకృష్ణ, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, ఏఐఎస్టిఏ కార్యదర్శి రాంబాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, వై వెంకటేశ్వర్లు(వై.వి) కార్పొరేటర్లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## యూరియా కొరత తీర్చాలి

- తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్



**ములకలపల్లి సెప్టెంబర్ 18,( ప్రజాజ్యోతి):** మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని రైతువేదిక లో డీఏఓ రవికుమార్‌ను కలసి యూరియా కొరత లేకుండా చూడాలని వినతిపత్రం అందజేశారు. పంటలకు అవసరమైన సమయంలో యూరియా కోసం రైతులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందన్నారు. ఆన్‌లైన్ విధానం వల్ల నిరక్షరాస్య రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా తగినంత యూరియా నిల్వలు అందుబాటులో ఉంచి, పారదర్శకంగా పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు తన్నీరు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు జగదీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బింగి శేషగిరి, రైతులు ముదిగొండ వెంకన్న, గోపగాని లక్ష్మీనరసయ్య, గుమ్మడి దేవస్వామి, తానం ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఐ పన్ను ఎత్తివేయాలి




**ములకలపల్లి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** యూపీఐ లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం విధించిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్)ను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు పోతుగంటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ములకలపల్లి సెంటర్‌లోసీపీఐ (ఎం ఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. యూపీఐ చెల్లింపులు ప్రజలకు ఉచితంగా కొనసాగించాలని, లావాదేవీలపై పన్ను విధించడం వల్ల చివరకు ఆ భారం వినియోగదారులపైనే పడుతుందని అన్నారు. ఇప్పటికే ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అదనపు భారం మోపడం సరికాదన్నారు. డిజిటల్ లావాదేవీలపై విధించిన పన్నును తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి, పార్టీ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, నాయకులు శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, ఎర్రగొర్ల రామారావు, నూపా సరోజని, నకిరకంటి నాగేశ్వరరావు, మిడియం వసంత్, వెలకం కన్నయ్య, సోడె అనురాధ, గుర్రం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ మార్పులకు తగ్గట్టుగా సాగు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు

**ములకలపల్లి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు ఆధునిక, శాస్త్రీయ పద్ధతులను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు సూచించారు. పొగళ్లపల్లి రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల సాగు మరియు వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వరిలో సన్న రకాల సాగు, హెచ్ టి ప్రత్తి సాగు ప్రతికూల ప్రభావాలు, నానో ఎరువుల వినియోగం, ఆయిల్‌పామ్, నూనెగింజల సాగు, సమగ్ర వ్యవసాయం, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని సూచించారు. కేవీకే కొత్తగూడెం కోఆర్డినేటర్ భరత్, సహాయ వ్యవసాయ సంచాలకులు రవికుమార్, మండల వ్యవసాయ అధికారి అరుణ్‌బాబు రైతులకు పలు సాంకేతిక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పొగళ్లపల్లి సర్పంచ్ మడకం రవి, వ్యవసాయ విస్తరణ అధికారులు సుజాత, రమేష్, సూరిబాబు, రైతులు పాల్గొన్నారు.





## జగన్నాథపురం గ్రామపంచాయతీలో 4-వే సెగ్రిగేషన్‌పై అవగాహన

- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణపై సిబ్బందికి శిక్షణ





**పాల్వంచ, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా 4–వే సెగ్రిగేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. రాజారావు, మండల పంచాయతీ అధికారి షేక్ షబ్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడబ్ల్యూ వర్కర్లకు చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి సేకరించే విధానం, పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు.

### ఇంటింటి చెత్త సేకరణలోనే వ్యర్థాల వర్గీకరణ

ఇంటింటి నుంచి చెత్తను సేకరించే సమయంలోనే వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించి, సక్రమంగా నిర్వహించాలని అధికారులు సూచించారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు ఇతర వ్యర్థాలను నిర్దేశిత విధానంలో వేరు చేసి సేకరించడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడబ్ల్యూ వర్కర్లు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

### పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం

గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని, చెత్తను బాధ్యతాయుతంగా నిర్వహించేలా ప్రజలను చైతన్యపరచాలని అధికారులు కోరారు. స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది సమష్టిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## విశ్వకర్మ జయంతి సందర్భంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు
- సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం ప్రారంభించిన కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ, సెప్టెంబర్ 18, ప్రజాజ్యోతి:** దైవశిల్పి శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురస్కరించుకుని పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో విశ్వకర్మ మహాయజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.దేవాలయ ప్రధాన అర్చకులు పెద్దోజు నాగాచార్యులు, అరిగే శశాంకాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి మూలమంత్రోచ్ఛారణలతో హోమం, మహాగణపతి పూజ, మండపారాధన, మహానైవేద్యం తదితర పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఆయన సతీమణి, పాత పాల్వంచ 46వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### సృష్టి నిర్మాణానికి ఆద్యుడు విశ్వకర్మ: కొత్వాల

ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సృష్టి నిర్మాణానికి ఆద్యుడు, శిల్పకళలకు మూలపురుషుడు, సకల కళలకు మూలాధారమైన దైవశిల్పి విశ్వకర్మ భగవానుడని అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.

### సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం

విశ్వకర్మ మహాయజ్ఞ మహోత్సవం సందర్భంగా సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల శ్రీనివాసరావు, కొత్వాల విమలాదేవి దంపతులు ప్రారంభించారు. భక్తులకు భోజన వసతులు కల్పించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాపర్తి వెంకటాచారి, నాంపల్లి వేణుగోపాలాచారి, జుజ్జూరి ప్రభాకరాచారి, గోల్డ్ రవి, మోగిలోజు సీతారామాచారి, కాసర్ల రామారావు, నాయకులు చింతా నాగరాజు, దారా చిరంజీవి, కొమర్రాజు విజయ్, సాంబయ్య, ధనలక్ష్మి, గోల్డ్ రాము, బూసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.